తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
08 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

## చండూరు వార్డులలో విస్తృతంగా పర్యటించిన కూసుకుంట్ల..



**ఎమ్మెల్యే కోమటిరెడ్డిపై ఫైర్**
**మున్సిపాలిటీని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ యే ..**
**స్థానిక ఎమ్మెల్యేకు మంత్రి పదవిపైనే.. ధ్యాస..**

**చండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో విస్తృతంగా పర్యటించారు. పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ... పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. చండూరు మున్సిపాలిటీలో కనబడుతున్న అభివృద్ధి అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యేకు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై ఏమాత్రం ధ్యాస లేదని, ఆయన ధ్యాస అంతా కేవలం మంత్రి పదవి దక్కించుకోవడం పైనే ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు అభివృద్ధి వైపు నిలబడాలని, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు ఓటర్లను అభ్యర్థిస్తూ.. తమను గెలిపిస్తే వార్డులను అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపిస్తామని, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో వార్డుల వారీగా బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

1వ వార్డు: తేలుకుంట్ల రాజకుమారి
2వ వార్డు: అన్నెపర్తి శేఖర్
7వ వార్డు: తడకమళ్ల నందిని సంతోష్
8వ వార్డు: గండూరి జనార్ధన్
10వ వార్డు: కొత్తపాటి సతీష్

అలాగే, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, నాయకులు బొడ్డు సతీష్ గౌడ్, పెద్దగోని వెంకన్న, తేలుకుంట్ల జానయ్య, రావిరాల నగేష్, రాంగోపాల్, రవి తదితరులు పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.



7లో

## పద్మశాలి కులబంధువుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

- కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు
- పద్మశాలి ఓటర్లు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- పట్టణ అభివృద్ధిలో పద్మశాలిల పాత్ర కీలకం
- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

## నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు

### స్పందన డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

### 78 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక




**సూర్యాపేట(జనంసాక్షి):**
స్పందన డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు ప్రముఖ కంపెనీలలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందేలా శిక్షణను అందిస్తున్నట్లు జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం స్థానిక రవి మహల్ లో స్పందన డిగ్రీ కళాశాల సౌజన్యంతో 11 ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో ఆ కళాశాల విద్యార్థుల కొరకు మెగా జాబ్ మేళా నిర్వహించారు.గత సంవత్సరం డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 350 మంది విద్యార్థులు పాల్గొనగా 78 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. మిగతా 3లో




## చండూరు పుర'పోరులో కాసుల జాతర..

**గెలుపే లక్ష్యంగా కోట్లు కుమ్మరిస్తున్న నేతలు!**

- హోరెత్తుతున్న ప్రచారం - రంగంలోకి దిగ్గజాలు
- నోట్ల వర్షం - తడిసి ముద్దవుతున్న వార్డులు
- ఒక్కో వార్డులో గెలుపు కోసం సగటున రూ. 40 నుంచి 50 లక్షలు...?
- మద్యం, తాయిలాలు మరియు క్యాంపు రాజకీయాలు

**చండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా రాజకీయాల్లో కీలకమైన చండూరు మున్సిపాలిటీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ఈ నెల 11న పోలింగ్ జరగనుండటం, మరో రెండు రోజుల్లో ప్రచార పర్వానికి తెరపడనుండటంతో ప్రధాన పార్టీలు అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయ్యాయి. మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడమే ఏకైక లక్ష్యంగా అధికార, ప్రతిపక్ష పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలతో ముందుకు సాగుతున్నాయి.

**హోరెత్తుతున్న ప్రచారం - రంగంలోకి దిగ్గజాలు**
చండూరు మున్సిపాలిటీపై పట్టు సాధించేందుకు రాజకీయ పార్టీలు తమ సర్వశక్తులను ఒడ్డుతున్నాయి. కేవలం స్థానిక నాయకులే కాకుండా... మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు మరియు రాష్ట్ర స్థాయి నాయకులు ప్రచారంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. గల్లీగల్లీ తిరుగుతూ... ఇంటింటికీ వెళ్లి ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.

**'నోట్ల' వర్షం - తడిసి ముద్దవుతున్న వార్డులు**
ఎన్నికల ప్రచార ఆర్భాటం ఒక ఎత్తయితే, తెర వెనుక జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలు మరో ఎత్తు. చండూరులో ఎన్నికల ఖర్చు ఆకాశాన్ని తాకుతోంది.

## అవినీతి రహిత సమాజం కోసం బిజెపికి మద్దతు ఇవ్వండి

- మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించండి
- కల్లూరు మున్సిపాలిటీలో కాషాయ జండా ఎగరవేస్తాం
- బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



**కల్లూరు ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**
అవినీతి రహిత సమాజం కోసం భారతీయ జనతా పార్టీ పని చేస్తుందని అటువంటి పార్టీకి ప్రజలు మద్దతిస్తే ప్రజలు క్షేమంగా, సుభిక్షంగా ఉంటారని కర్ణాటక, తమిళనాడు బీజేపీ పార్టీ కో ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కల్లూరు మండల బిజెపి అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు, మిగతా 6లో

# హాలియా మున్సిపాలిటీ పై మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయం

## పార్టీ మున్సిపల్ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి



**హాలియా జనం సాక్షి. ఫిబ్రవరి 7**
హ లియా మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ 9 సీట్లు గెలుచుకుపోతుంది. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు దోపిడీకి వ్యతిరేకంగా మున్సిపల్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటా విఫలం చెందింది విఫలం గత శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా ప్రభుత్వం చేయలేదు వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు ఇస్తామన్న 40000 పింఛన్ ఇవ్వడం లేదు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 ఇస్తామని ఇవ్వడం లేదు కళ్యాణి లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామని ఇవ్వడం లేదు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చెల్లించడం లేదు కాలేజీ విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని ఇవ్వడం లేదు రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి 15000 రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి 12000 ఇస్తూ గత రెండుకారులుగా రైతు భరోసా నిధులు కూడా రైతుల ఖాతాలో జమ చేయడం లేదు ఇప్పటికి 45 శాతం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయలేదు ఇలా రాష్ట్ర ప్రభుత్వం అందింట వైఫల్యం చెందింది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్ల కోసం ప్రజల వద్దకు వెళ్తే ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రజలు మధ్య పెట్టేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నించడం సిగ్గుచేటు చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రం తెచ్చిన నాయకుడు కేసీఆర్. అడగకుండానే అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది . దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత అయినది. మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారు. అధికార పార్టీ నాయకులు ఎన్ని ప్రలోభాల గురి చేసిన బెదిరింపులకు పాల్పడిన అంతిమంగా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి ఓటేయడం కాయం. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చే డబ్బులను మందు సీసాలను తీసుకొని టిఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యండి. హాలియా మున్సిపాలిటీని టిఆర్ఎస్ పార్టీ గెలవబోతుంది. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి పొదిలి శ్రీనివాస్ ఏడ వార్డ్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిట్టిపోలు శ్రీనివాస్, ఎల్లారెడ్డి, కూరాకుల రవి తదితరులు ఉన్నారు.



# కారు స్పీడ్ పెంచిన బీఆర్ఎస్ నేతలు

**హాలియా, ఫిబ్రవరి 7 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 6వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి అన్నేపాక శ్రీనివాస్, 7వ వార్డులో బలపరిచిన అభ్యర్థి చిట్టిపోలు శ్రీనివాసులు గెలుపు కోసం బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయ సింహ రెడ్డి పాల్గొన్నారు.వీరితో పాటు రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్ర సేనా రెడ్డి, కర్ణ నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

# హాలియాలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**హాలియా, ఫిబ్రవరి 7 జనంసాక్షి:**
నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 1, 2, 3 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గౌని రాజ రమేష్, నకిరేకంటి అన్నపూర్ణ సైదులు, కుందూరు వెంకట్ రెడ్డి గెలుపు లక్ష్యంగా ఈ ప్రచారం సాగింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పట్టణ ప్రజలు, విద్యార్థి సంఘం నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సామాజిక మాధ్యమ సభ్యులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక శాసనసభ్యులు జయవీర్ కుందూరు ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థుల విజయం హాలియా అభివృద్ధికి దోహదపడు తుందని తెలిపారు.

# గ్రామపంచాయతీకార్యదర్శికి బుద్ధుడి ఫోటో బహూకరణ

**వలిగొండ మండలం ఫిబ్రవరి 07 (జనం సాక్షి )**
మండలంలోని గోపరాజు పల్లి గ్రామానికి చెందిన జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ నవనీత గోపరాజు పల్లి గ్రామం నుండి ట్రాన్స్ఫర్ అయిన సందర్భంగా జై భీమ్ సేన ఆధ్వర్యంలో క్యాలెండర్, బుద్ధుడు ఫోటో బహూకరించిన వలిగొండ మాల మహానాడు ,మండల సహాయ కార్యదర్శి కట్ట సురేష్. సమాజ సమానత్వం న్యాయం హక్కుల పరిరక్షణకు మార్గదర్శకుడైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తి దాయకమని, గ్రామ అభివృద్ధిలో ఆయన బోధనలు మార్గదర్శకంగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, పాలకూర రాములు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

## వివిధ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్న విద్యార్థులు

**దేవరకొండ,ఫిబ్రవరి 07(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా వేషధారణలలో విధులు నిర్వహించి పలువురిని ఆకట్టుకున్నారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ఆర్ సాగర్ నాయక్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులకు పాఠ్యాంశాలను బట్టి పట్టించడం కాకుండా,సామాజిక బాధ్యతలను నేర్పించాలని తమ పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహించామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,సమాజానికి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. స్వపరిపాలన దినోత్సవం లో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా అంజుమ్ , డీఈవోగా ఆయేషా తపస్సు, ఎంఈఓగా ఆమెన, జిల్లా పాలన అధికారి కలెక్టర్ ఆఫియా ,జాయింట్ కలెక్టర్ జమీమా, జెడ్పి సీఈవోగా రూమ్మేసా, చైర్ పర్సన్ గా జూవేర, డిప్యూటీ ఈవోగా బీబీ సహారా లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బ్రిడ్జికి ఇరువైపులా ప్రహరి లేకపోవడం తీవ్ర సమస్య

**వలిగొండ మండలం ఫిబ్రవరి 07 (జనంసాక్షి)**
వలిగొండ మండలంలోని సాయి నగర్ కాలనీకి వెళ్లే దారిలో బ్రిడ్జిపై ఇరువైపులా ఎలాంటి ప్రహరి గోడ లేకపోవడంతో ప్రయాణికుల అదుపు తప్పితే కాలువలో పడి అవకాశం ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పైన సంబంధిత అధికారులు స్పందించి త్వరగా పరిష్కరించాలని కోరుతున్నారు.



# అంతంపేట సోమేశ్వర స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** గట్టుప్పల్ మండలంలోని అంతంపేట సోమేశ్వర స్వామి జాతర పోస్టర్ ను శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 22,23,24 తేదీలలో ఎంతో వైభవపేతంగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగే సోమేశ్వరాలయ జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీయాడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు చందా వెంకటేష్, మాధగోని వెంకటయ్య, పూసపాటి శంకరప్ప, పోనిరెడ్డి రామిరెడ్డి, రాపోలు సతీష్, మాదుగుల నవీన్ అయితెగోని భుజంగం, వీరమల్లఅశోక్, మాతంగి నరేందర్, మాతంగి యాదయ్య, రాచమల్ల వెంకట్ రెడ్డి, మాదుగుల వెంకటయ్య, గూడపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల బాంధవునిగా వస్తున్నా.. ఓటేసి ఆశీర్వదించండి

**○కమలం పువ్వు 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంజి దుర్గ వెంకటేశం ○తన జీవితాన్ని వార్డు అభివృద్ధికి, ప్రజా సేవకు అంకితం చేస్తా**

**చండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి)** నా తుది శ్వాస ఉన్నంత వరకు ప్రజా సేవలోనే ఉంటానని, వేసే ప్రతి అడుగు జనం కోసమేనని చండూరు మున్సిపాలిటీ 9వ వార్డు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కౌన్సిలర్ అభ్యర్థి గంజి దుర్గ వెంకటేశం అన్నారు. మున్సిపల్ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారం లో భాగంగా శని వారం 9వ వార్డులో గంజి దుర్గ వెంకటేశం ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలను పేరుపేరునా పలకరిస్తూ, వరసలతో పిలిచి ఆప్యాయంగా మాట్లాడుతూ అందరితో మమేకమయ్యారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు.

**ప్రజల బాగోగులే నా ధ్యేయం**

ఇంటింటి ప్రచారంలో గంజి దుర్గ వెంకటేశం మాట్లాడుతూ. "నా ఆలోచనలు ఎప్పుడూ ప్రజల బాగు కోసమే ఉంటాయి. ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటా... ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తా గత కొంత కాలంగా ఎంతో మందికి సహకారం అందించాను, ఇకముందు కూడా ప్రజాసేవలోనే పూర్తిస్థాయిలో నిమగ్నమవుతాను," అని తెలిపారు. వార్డులోని ప్రతి వీధిలోనూ సి.సి కెమెరాలు సి.సి రోడ్ లు ఏర్పాటు చేయిస్తాను. వార్డులో ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తాను. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రతి 6 నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి చికిత్స అందిస్తాను. ఉద్యోగాల కోసం కోచింగ్/ శిక్షణ తీసుకునే యువతకు నా వంతుగా ఆర్థిక చేయూత అందిస్తాను.వార్డు ప్రజలందరూ తమ ఆశీర్వాదాలు అందించి, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. తన జీవితాన్ని వార్డు అభివృద్ధికి, ప్రజల సేవకు అంకితం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# బాధితునికి నేస్తం ట్రస్ట్ ఆర్థిక సాయం



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అదే గ్రామానికి చెందిన పుట్టి చిన్న నరసింహారావు (35) కు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు, వృద్ధురాలైన తల్లి వున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో తాపీ పని చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉండేవాడు. తెలిసిన వారి ద్వారా హైదరాబాద్ కు తాపీ పని కోసం వెళ్లి, పది రోజుల క్రితం పని ముగించుకొని ఆటోలో వస్తున్న క్రమంలో మరొక ఆటో డీ కొట్టడంతో రెండు కాళ్ళు పూర్తిగా విరగిపోయాయి. అక్కడే వైద్యం చేయించే స్థోమత లేక ఇంటికి తీసుకు వచ్చి భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్లారు. అక్కడ వైద్యులు ఆరోగ్య శ్రీ క్రింద ఆపరేషన్ చేశారు. ఇతను మంచానికే పరిమితం కావడంతో పిల్లల చదువులకు, వైద్య ఖర్చులకు కూడా ఇబ్బందిగా ఉందని దాతలు సహాయం చేయాలని తల్లి చిట్టెమ్మ వేడుకున్నారు. ఈ విషయం వారి కుటుంబ సభ్యులు నేస్తం ట్రస్ట్ దృష్టికి తీసుకురావడంతో శనివారం వారి వద్దకు వెళ్ళి నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున 10 వే?ల రూపాయలు ఆర్థిక సాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి, వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి, సెక్రటరీ ఇండ్ల వెంకట రాజేష్, గౌరవ సలహాదారులు బత్తుల రామకొండా రెడ్డి, మాజీ సొసైటీ డైరెక్టర్ సంకా సురేష్, సభ్యులు డి బాలనారాయణ రెడ్డి, గ్రామస్థులు పల్లనీటి రమేష్, శనగా మల్లేష్, బర్ల బాబు, శనగా బాబు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు పుర'పోరులో కాసుల జాతర..

## గెలుపే లక్ష్యంగా కోట్లు కుమ్మరిస్తున్న నేతలు!

**విశ్వసనీయ సమాచారం ప్రకారం భారీ వ్యయం**

ఒక్కో వార్డులో గెలుపు కోసం అభ్యర్థులు సగటున రూ. 40 నుంచి 50 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు అంచనా..? జిల్లా వ్యాప్తంగా నల్గొండ కార్పొరేషన్ సహా జిల్లాలోని 17 మున్సిపాలిటీలు ఉండగా చండూరు మున్సిపాలిటీ లో మొత్తం 10 వార్డులకు గాను దాదాపు రూ. 20 కోట్లు చేతులు మారనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.మద్యం, తాయిలాలు మరియు క్యాంపు రాజకీయాలు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ఏ మార్గాన్ని వదిలిపెట్టడం లేదు. ఓటర్లకు నగదు పంపిణీతో పాటు గృహోపకరణాలు, ఇతర బహుమతులు ఇస్తున్నారు.

**మద్యం ఏరులై**

సాయంత్రం అయ్యిందంటే చాలు మద్యం ఏరులై పారుతోంది. కీలకమైన ఓటర్లు, కుల సంఘాల పెద్దలను ప్రభావితం చేయడానికి రహస్య ప్రాంతాల్లో 'క్యాంపు' రాజకీయాలు నడుపుతున్నారు.పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో చండూరులో ఉత్కంఠ నెలకొంది. ఓటర్లు మౌనంగా ఉన్నప్పటికీ, అభ్యర్థులు మాత్రం గెలుపు తమదేనన్న ధీమాతో కోట్లు కుమ్మరిస్తున్నారు. మరి ఈ 'ధన' ప్రవాహం ఓటరు తీర్పును ఎలా ప్రభావితం చేస్తుందో తెలియాలంటే ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

# నాణ్యమైన విద్యతోపాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు

వీరిలో 39 మంది అపాయింట్మెంట్ ఆర్డర్లు అందుకోగా, మరో 39 మంది సెలక్షన్ ఆర్డర్ లను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో డిగ్రీతో పాటు సాఫ్ట్ స్కిల్స్, అడ్వాన్స్డ్ టెక్నాలజీ నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు వస్తున్నాయని తెలిపారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి ద్వారానే భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగ అవకాశాలను లభిస్తాయని తెలిపారు.తమ కళాశాల విద్యార్థులకు ఐబీఎం బెంగళూరు వారి ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు శిక్షణను అందించినట్లు తెలిపారు.ప్రస్తుతం తమ కళాశాల విద్యార్థుల కొరకే నిర్వహించిన జాబ్ మేళాను వచ్చే సంవత్సరం అన్ని డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొనేలా అవకాశం కల్పిస్తామని తెలిపారు.టెక్ మహీంద్రా, విప్రో, సిస్ టెక్, ఇన్సోవ్ సొల్యూషన్స్, క్వె స్ వంటి ప్రముఖ కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నట్లు తెలిపారు.అనంతరం ఆయా కంపెనీల ప్రతినిధులు విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు, కళాశాల డైరెక్టర్లు పులి అచ్యుతరామ శర్మ, వేణు, వాసుదేవరావు, శ్రీనివాస రెడ్డి, నాగిరెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ కంపెనీల హెచ్ఆర్ మేనేజర్లు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఓ కి వినతి పత్రం

**○ఫిబ్రవరి 12 సార్వత్రిక సమ్మె ○లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి ○ గ్రామపంచాయతీ యూనియన్**

**మాడుగుల పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 7 జనం సాక్షి :**

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 10 జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం సమ్మె ప్రచార కార్యక్రమంలో భాగంగా మడుగులపల్లి గ్రామపంచాయతీ కార్మికుల తరుపున ఎంపీ ఓ కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రొండి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని విభజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు కార్మిక హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 12 సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు కొలగొట్ల రాజశేఖర్ రెడ్డి వెంకన్న జానీ కోడి రెక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బుడ్డారెడ్డి గూడెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ నిర్మాణానికి గ్రామస్తులు తమ ఉదారతను చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి చీరల వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని రూ. 90 వేల నగదును సేకరించారు. ఈ మొత్తాన్ని గురువారం గ్రామ పెద్దమనుషుల సమక్షంలో ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు.

## 10 వ వార్డులో పోటీ నుండి

# సిపిఎం అభ్యర్థి ఉపసంహరణ

**బిఆర్ఎస్ అభ్యర్థి ఇంజమూరి వెంకటమ్మ కి మద్దతుగా ప్రచారం ఇరు పార్టీ నేతల సమావేశంలో ప్రకటించిన సిపిఎం, కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ**

**నేరేడుచర్ల,(జనంసాక్షి) :**

ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి సిపిఎం పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు, సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ తెలిపారు, శనివారం పట్టణ కేంద్రంలోని స్థానిక బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం నందు నిర్వహించిన ఇరు పార్టీల నేతల ఉమ్మడిసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీడిసిసిబి జిల్లా డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరనకు ముందు ఇరు పార్టీల నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సిపిఎం పార్టీ 10వ వార్డు నందు తమ పార్టీ అభ్యర్థిని నిలపడంతో ఎన్నికల గుర్తు రావడం జరిగిందని తదనంతర పరిణామాల రిత్యా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం అభ్యర్థన మేరకు సిపిఎం పట్టణ శాఖ సమావేశం నిర్వహించి పదవ వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థి ప్రచారం నుండి విరమించుకొని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇంజమూరి వెంకటమ్మకి మద్దతు తెలియజేస్తూ బహిరంగంగా ప్రచారం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు, అదేవిధంగా పదవ వార్డులోని సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల గుర్తైనా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ పోటీలో ఉన్న అన్ని వార్డుల్లో సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని వారు కోరారు., ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరిబండి సురేష్ బాబు,మాజీ మార్కెట్ చైర్మన్ నాగండ్ల శ్రీధర్,టౌన్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు సైదులు ,మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు ,పాలువాయి కృష్ణమూర్తి ,పోరెడ్డి సోమిరెడ్డి,ఇంజమూరి రాజేష్ ,నందిపాటి గురవయ్య సిపిఎం పార్టీ నాయకులు అనంత ప్రకాష్ ,కట్ట మధు,సిరికొండ శీను,హాఫిజ్ , శ్రీను,రంజాన్,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి

❍ దేశవ్యాప్త సమ్మె ఫిబ్రవరి 12 గురించి ఖమ్మం జిల్లా రవాణా శాఖ అధికారి జగదీష్‌కి ఆటో, మోటార్ రంగా జేపీసీ వినతిపత్రం

❍ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ❍ కార్మికులకు అనువైన చోట అడ్డాలు ఏర్పాటు చేయాలి




**ఖమ్మం టౌన్ , జనవరి 07 (జనంసాక్షి)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు కిస్తీలు కట్టలేక ఫైనాన్స్ కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రంస్పందించకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.. అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుందని ఆయన అన్నారు.. ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయని ఆయన అన్నారు.. రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్ధకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని ఆయన సందర్భంగా డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎఐటియుసి పాల్వంచ కృష్ణ అమెజ జిల్లా ఉపేందర్,ంఎజఅ పేరబోయిన మోహన్రావు,ఃఖీజ షేక్ సత్తార్ ,ఎజఅఎ శ్రీను, నాయకులు ఆజాద్ , నాగరాజు, దేవ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్భాలో ఘనంగా వీడ్కోలు వేడుక

### ఉన్నత స్థాయిలో నిలవాలి - ఎంఈవో జయరాజు

**కారేపల్లి, ఫిబ్రవరి07(జనంసాక్షి) :**
కారేపల్లి కస్తూర్భాగాంధీ బాలిక విద్యాలయంలో శనివారం ద్వితీయ ఇంటర్, 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకను ఘనంగా నిర్వహించారు. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు ఆల్‌ది బెస్టు తెల్పుతూ వారికి పూలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో దుగ్గిరాల జయరాజు హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. టాలెంట్ టెస్టు, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనపరుస్తున్నారని, జాతీయ స్థాయిలో ఖాన్ అకాడమీ ద్వారా అవార్డు అందుకోవటం లో స్పెషల్ ఆఫఈసర్ ఝాన్సీ సౌజన్య కృషిని కొనియాడారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌజన్య, విజయలక్ష్మి, ఝాన్సీ, కవిత, వసంత, మమత, సరిత, కలష్ణవేణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కారేపల్లి, ఫిబ్రవరి07(జనంసాక్షి) :**
ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో శిశువులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అందజేస్తున్న సేవలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీమలపాడు సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ మోకాళ్ళ రమణ కోరారు. రేలకాయల పల్లి, గేటు రేలకాయలపల్లి గ్రామ పంచాయతీలలో గల అంగన్వాడి కేంద్రాలలో శనివారం పోషకాహార దినోత్సవంలో భాగంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు,0-5 ఏళ్ల పిల్లలకు టీకాలు , ఆరోగ్య తనిఖీలు, పోషకాహార పంపిణీలను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కొత్త గర్భిణీలను నమోదు చేయడం, పిల్లల ఎదుగుదలను పర్యవేక్షించారు. పిల్లల ఇండ్లకు వెళ్లి తల్లులకు శిశువుకు పాలు ఇచ్చే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కళావతి, సునీత, అంగన్వాడి టీచర్లు సుజాత, శిరోమణి,ఆశా కార్యకర్త ఈశ్వరి పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైరాలో పేరుపల్లి నాయకుల ప్రచారం

**కారేపల్లి, ఫిబ్రవరి07(జనంసాక్షి) :**
వైరా మున్సిపాల్టిలో ప్రచారంకు కారేపల్లి మండల నేతలు తరలివెళ్ళారు. శనివారం వైరాలో నిర్వహించిన ప్రచారంలో పేరుపల్లి సర్పంచ్ బానోత్ పద్మ వీరభద్రం ఆధ్వర్యలో పేరుపల్లి కాంగ్రెస్ నాయకులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి ప్రచారం నిర్వహించారు. వైరాలో కాంగ్రెస్ ఆభ్యర్దులకు ఓటర్ల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బానోత్ వీరభద్రం, దారావత్ లక్ష్మన్, దేవ్‌సింగ్, కేలోత్ హంకీ, వీరన్న, నల్లమోతు కోటి తదితరులు పాల్గొన్నారు.



## బల్లెం బిక్షం కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

❍ సర్పంచులు లక్ష్మా నాయక్, బాలు నాయక్, రామ నాయక్, నరేష్ నాయక్

❍ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

**టేకులపల్లి,ఫిబ్రవరి 7(జనంసాక్షి):**
టేకులపల్లి మండలంలోని సులానగర్ లో గుండెపోటుతో ఇటీవల మృతిచెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు, బీఆర్ఎస్ కార్యకర్త, గ్రామ శాఖ అధ్యక్షుడు బల్లెం బిక్షం మృతి పార్టీకి తీరని లోటని, ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మండలంలోని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, సులానగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు లక్ష్మ నాయక్, చుక్కాల బోడు సర్పంచ్ బానోతు రామా నాయక్, బద్దు తండా సర్పంచ్ బానోతు నరేష్ నాయక్ లు అన్నారు. శనివారం మృతుడు బిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆదివారం దశదిన కర్మ కార్యాలు ఉన్నందున, అందుకు కావలసిన వారి వంతు ఆర్థిక సహాయం అందజేశారు. వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలను, స్థానిక సర్పంచ్ లక్ష్మా నాయక్ ఆధ్వర్యంలో బానోతు హనుమ నాయక్, బానోతు చంద్రు నాయక్, గుండా రవీందర్ రెడ్డి లు పదివేల రూపాయలను అందజేశారు. మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరి సింగ్ నాయక్ రెండు క్వింటాల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగా సులానగర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బానోతు సరి లాల్, పార్టీ కార్యకర్తలు కేలోత్ రాంకుమార్, బోడ రమేష్, భాస్కరాచారి, ప్రేమ్ కుమార్, కస్నా, వినోద్, వెంకటేష్ లు కలిసి ఎనిమిది వేల రూపాయలను అందజేశారు. బల్లెం ఆరోను కుమారులు పాస్టర్ బల్లెం బాబురావు ఆధ్వర్యంలో పదివేల రూపాయలను అందజేశారు. మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్ కుమార్, కుమ్మరి చౌదరిల ఆధ్వర్యంలో గ్రామ శాఖ పార్టీ తరఫున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.





## జిల్లా స్థాయి పోటీలకు గాంధీపురం గురుకుల విద్యార్థులు

**కారేపల్లి, ఫిబ్రవరి07(జనంసాక్షి) :**
సీఎం కప్ 2026 జిల్లా స్థాయి క్రీడా పోటీలకు గాంధీపురం గురుకుల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ జి.హరికఅష్ణ తెలిపారు. గురువారం వైరా నియోజకవర్గస్థాయి పోటీలలో గెలిచి జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. ఖో ఖో విభాగంలో ఐదుగురు విద్యార్థులు డి.గోపీచంద్, పి.ప్రమోద్, పి.సంతోష్, ఎం.సఅజన్, టి.గౌతమ్ అర్హత సాధించగా, అథ్లెటిక్ విభాగంలో పి సంతోష్ ద్వితీయ స్థానాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన వ్యాయామ ఉపాధ్యాయులు పీడీ రామమ్మ, పిఈటి బి.మోతీలాల్ లను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు తన్నీరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల దేవాలయానికి వెండి కలిశాన్ని అందిస్తున్న దంపతులు మోదుగు సుధాకర్ రెడ్డి సుగుణ

పెన్‌పహాడ్ జనంసాక్షి

# సృజనాత్మకతను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు దోహదపడతాయి

## ○ ఎస్ ఐ మేడా ప్రసాద్



**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 07 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని అంజనాపురం గ్రామం ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా స్థానిక గ్రామ సర్పంచ్ బానోత్ నరసింహ, స్థానిక మండల ఎస్సై మేడ ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం జరిగిన కార్య క్రమంలో ఎస్ ఐ మేడా ప్రసాద్ మాట్లా డుతూ విద్యార్థులలో ప్రతిభను గుర్తించ డానికి ఈ పోటీలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకతను ఆలోచనా శక్తిని పెంపొందించడానికి వ్యాసరచన, క్విజ్ పోటీలు చాలా ఉపయోగపడతాయన్నారు. వ్యాసరచన ద్వారా వారు తమ భావాలను స్పష్టంగా క్రమబద్ధంగా వ్యక్తపరచడం నేర్చుకుంటా రని, క్విజ్ పోటీలు వారి సాధారణ జ్ఞానాన్ని పెంపొందించి, వారి జ్ఞాపక శక్తికి పదునుపెడతాయని, దీనివల్ల విద్యార్థులు అన్ని విషయాలలో చురుకుగా పాల్గొంటా రన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు ఎస్ఐ మేడ ప్రసాద్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్. హెచ్ఎం టి కిషన్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**కల్లూరు ఫిబ్రవరి 07(జనంసాక్షి)..** ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు వెంకన్న కార్మికు లకు పిలుపునిచ్చారు. శనివారం కల్లూరు పట్టణం లోని మధిర రోడ్ ప్రాంతంలో గల రైస్ మిల్లు దగ్గర 150 మందితో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఏ. వెంకన్న మాట్లాడుతూ 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను అమలులోకి తెస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025ను ఉపసంహరించుకోవాలని ,పేదలకు పనికి గ్యారెంటీ కల్పిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ల పరిష్కారానికై జాతీయ కార్మిక సంఘాలు, ఫెడరేషన్లు ఇచ్చిన పిలుపుపై 12న జరుగనున్న ఒక్కరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల హమాలి సంఘం కార్యదర్శి నల్లగట్ల సీతారాములు, హమాలి సంఘం నాయకులు భాజీని సత్యం, కోటేశ్వరావు, ఏడుకొండలు, అంజన్ రావు, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిజం పాత్ర కీలకం

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**జనం సాక్షి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 7(జనంసాక్షి)** సమాజ నిర్మాణంలో జర్నలిజం కీలక పాత్ర పోషిస్తుందని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగదిండ్ల భాస్కర్ అన్నారు. శనివారం ఆయన జనం సాక్షి దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు దిక్సూచిగా నిలుస్తాయని తెలిపారు. నేటి సమాజంలో వార్తలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ప్రజలకు చేరవేయడం ఎంతో అవసరమన్నారు. గ్రామాల సమస్యలను వెలుగులోకి తెచ్చినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా, నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకురావడంలో జనం సాక్షి పత్రిక తన విశ్వసనీయతను చాటుకుంటోందని తెలిపారు. నియోజకవర్గాల్లో వారు ఇచ్చిన ముందస్తు అంచనాలు 100 శాతం నిజం కావడం వారి క్షేత్రస్థాయి పనితీరుకు నిదర్శనమని అభినందించారు. జర్నలిజం అనేది ఒక వృత్తి మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా మారి, పాలకులను ప్రశ్నించినప్పుడే పత్రికలకు అసలైన గుర్తింపు లభిస్తుందన్నారు. సమస్యలను ఎత్తిచూపడమే కాకుండా, వాటి పరిష్కార మార్గాలను కూడా ప్రభుత్వానికి సూచించే దిక్సూచిగా ఎదగాలని తెలిపారు. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు, పత్రికా యాజమాన్యాలకు తమ ఫౌండేషన్ తరపున ఎల్లప్పుడూ సహకారం ఉంటుందని తెలిపారు.

# 25 వార్డ్ అభ్యర్థి చల్లగుర్గుల కృషవేణి రఘు బాబు ను భారీ మెజారిటీ తో గెల్పించాలి : కుంభం కీర్తి రెడ్డి



**భువనగిరి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** భువనగిరి పట్టణం లోని స్థానిక 24 వా వార్డ్ లో ఇంటిఇంటికి ప్రచార కార్యక్రమం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ లో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడు తో అధికార పార్టీ తో వార్డు అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. కృష్ణవేణి ని భారీ మెజారిటీ తో గెలిపించండని వార్డ్ లో కోరారు. ఈ కార్యక్రమం లో ఎండీ కౌసర్, కమ్మ వెంకటేష్, మాసూద్, సాగర్, బబ్బిలి అశోక్ తదితరులు పాల్గున్నారు.

# బొగ్గు పరిమాణం కన్నా నాణ్యతే ముఖ్యం

- ○ వినియోగదారుల సంతృప్తే సింగరేణి లక్ష్యం
- ○ ఈడీ (కోల్ మూవ్ మెంట్ ) & చీఫ్ విజిలెన్స్ అధికారి వెంకన్న జాదవ్, ఐఆర్‌టీఎస్



**టేకులపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** బొగ్గు మార్కెట్లో వినియోగదారులు తమకు అవసరమైన నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగిస్తున్నారని,కనుక బొగ్గు పరిమాణం కన్నా బొగ్గు నాణ్యత ప్రమాణాల పెంపుదలకు ప్రతి అధికారి, ఉద్యోగులు తగిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల సంతృప్తే సింగరేణి లక్ష్యంగా, బొగ్గు పరిమాణం కన్నా నాణ్యతే ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే సింగరేణి సంస్థకు భవిష్యత్తు ఉంటుందని సింగరేణి సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్ మెంట్) & చీఫ్ విజిలెన్స్ అధికారి బి. వెంకన్న జాదవ్, ఐఆర్‌టీఎస్, ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య , జీఎం (మార్కెటింగ్ & కొ ఆర్డినేషన్) టి. శ్రీనివాస్, జీఎం( క్వాలిటీ)ఏ. రవి కుమార్, కొత్తగూడెం రీజియన్ జీఎం( క్వాలిటీ) జె వెంకట రమణ, కోయగూడెం పి.ఓ ఆఫీస్ లో అన్ని గనుల ఉన్నత అధికారులు, అధికారులతో పవర్పాయింట్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన పాలసీ విధానం ద్వారా గతంలో బొగ్గు గనుల తవ్వకం కేవలం ప్రభుత్వ సంస్థలైన కోల్ ఇండియా,ఎస్ సి సి ఎల్ పరిధిలో ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం 2020 నుండి ప్రైవేటు సంస్థలకు కూడా బొగ్గు గనులను వేలం వేయడం ప్రారంభించింది. ప్రైవేటు సంస్థలు అధునాతన సాంకేతికతను ఉపయోగించి తక్కువ ఖర్చుతో బొగ్గును వెలికితీస్తున్నాయి. ప్రైవేటు కంపెనీలు తాము తీసిన బొగ్గును ఎవరికైనా, ఏ ధరకైనా అమ్ముకునే వెసులుబాటు ఉంది. ఇది సింగరేణికి నేరుగా మార్కెట్ పోటీని తెచ్చిపెట్టింది. సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి వ్యయం, కోల్ ఇండియా లోని ఇతర అనుబంధ సంస్థలతో పోలిస్తే గణనీయంగా ఎక్కువగా ఉంది. సింగరేణిలో ఒక టన్ను బొగ్గు ఉత్పత్తికి సగటున రూ. 3,400 నుండి రూ.4,000 వరకు ఖర్చవుతుండగా, వినియోగదారు లకు నాణ్యతను బట్టి (గ్రేడ్) సగటున రూ.4,800 పై చిలుకు ధరకు విక్రయిస్తున్నారు. మరోవైపు, కోల్ ఇండియాలో బొగ్గు నిల్వలు భూమికి తక్కువ లోతులో ఉండటం,ఓపెన్ కాస్ట్ గనులు ఎక్కువగా ఉండటం వల్ల, వారు టన్ను బొగ్గును సుమారు రూ.1,600 నుండి రూ.2,500 ప్రారంభ ధరలకే (గ్రేడ్ను బట్టి) అందించగలుగుతున్నారు. ఈ భారీ ధరల వ్యత్యాసం కారణంగా మార్కెట్లో సింగరేణి బొగ్గును కొనుగోలు చేయడానికి వినియోగదారులు కొంత వెనుకాడాల్సి వస్తోంది. అంతర్జాతీయంగా అమెరికా, చైనా, ఐరోపా దేశాలు పర్యావరణ లక్ష్యాల కోసం బొగ్గు వాడకాన్ని తగ్గిస్తుండటంతో, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా వంటి దేశాలు తమ బొగ్గును భారత్ వంటి దేశాలకు తక్కువ ధరకు విక్రయించడానికి సిద్ధపడుతున్నాయి. ఈ విదేశీ బొగ్గు దిగుమతుల నుండి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడం సింగరేణికి ప్రస్తుతం ఒక ప్రధాన సవాలుగా మారింది. వినియోగదారులు (ముఖ్యంగా థర్మల్ పవర్ ప్లాంట్లు) బొగ్గులోని జీసీవీ (గ్రాస్ క్యాలోరిఫిక్ వాల్యూ) ఆధారంగా ధర చెల్లిస్తారు. బొగ్గులో మట్టి, రాళ్లు కలిస్తే గ్రేడ్ పడిపోతుంది. దీనివల్ల సింగరేణికి ఆదాయం తగ్గుతుంది. నాణ్యత తగ్గితే సింగరేణికి భారీగా జరిమానాలు పడుతున్నాయి. ఈ సందర్భంగా బొగ్గు నాణ్యతకు తీసుకోవలసిన చర్యల గురించి పలు సూచనలు చేశారు. బొగ్గుతో పాటు వచ్చే మట్టి, రాళ్లు (శాలే అండ్ స్టోన్స్) కలవకుండా చూడాలి. లోడింగ్ పాయింట్ల వద్ద కఠినమైన తనిఖీలు చేపట్టాలి. గ్రేడ్ పడిపోకుండా మైనింగ్ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే వినియోగదారులకు జి-13 కంటే ఎక్కువ నాణ్యతా గల బొగ్గును మాత్రమే సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించు కోవడంతో పాటు, మానవ వనరులను గరిష్ట స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, కోయగూడెం పి.ఓ. గోవిందా రావు, జెకె. ఓసీ పి. ఓ. జాకీర్ హుస్సేన్, డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డి.జి.యం (ఏరియా వర్క్ షాప్) నాగరాజు నాయక్ డీజియం (సివిల్) రవికుమార్, అజ్మీర తుకారాం ఇతర ఉన్నత అధికారులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం కోసం బిజెపికి మద్దతు ఇవ్వండి

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఆధ్వర్యంలోఎన్ఎస్పి నుండి కల్లూరు అంబేద్కర్ సెంటర్ వరకు అశేషంగా తరలివచ్చిన జన సమూహంతో భారీ రోడ్ షో ర్యాలీ నిర్వహించారు. రోడ్ షో ర్యాలీలో ముఖ్య అతిథులుగా బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటీశ్వరరావు, పొంగులేటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుమ్మ రామకృష్ణ, పలువురు జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి 11 సంవత్సరాల పరిపాలనలో ఎన్నో సహోపేత నిర్ణయాలతో వికసిత్ భారత్ దిశగా పనిచేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలోనే నాలుగవ ఆర్థిక శక్తివంతమైన దేశంగా మార్చిన ఘనత ప్రధాని మోడీకి దక్కుతుందని అన్నారు.గతంలో ఎన్నో ఏళ్ళు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఉండి,35 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో పని పనిచేసినప్పటికీ టికెట్ ఆశిస్తే కోట్లాది రూపాయలు డబ్బులు అడిగారు అని ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రాధాన్యత ఇవ్వని పార్టీలో ఇమడలేక బిజెపిలో నరేంద్ర మోడీ స్వయంగా పిలిచిన నేపథ్యంలో బిజెపిలో చేరటం జరిగిందన్నారు.అన్నారు.

175 స్కీములతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రజలకు అందిస్తూ, ప్రజా శ్రేయస్సుకోసం పనిచేస్తుందని ఉన్నారు. ప్రపంచ దేశాలే గర్వించే గ్లోబల్ నాయకుడిగా మోదీ అరుదైన గౌరవం పొందారని, అటువంటి నాయకుని నాయకత్వంలో తొలిసారిగా మున్సిపాలిటీగా అవతరించిన కల్లూరు లో కౌన్సిలర్లుగా బిజెపి తరపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నిధులు సరాసరి కల్లూరుకు చేరేలా కృషి చేస్తానని అన్నారు. కల్లూరును వికసిత్ కల్లూరుగామార్చటమే నా సంకల్పం అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోరి తెచ్చుకున్నప్రజలకు పదేండ్లలో బిఆర్ఎస్ విపరీతమైన అప్పులు చేసి అప్పుల రాష్ట్రంగా మిగిల్చిందని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పక్కా కమర్షియల్ పార్టీలని అన్నారు. నేను కల్లూరు బిడ్డనే, మా ఊరు నారాయణపురం గ్రామం, కల్లూరు మండలానికి చెందిన తాను కల్లూరు లోనే పుట్టి పెరిగి కల్లూరు జూనియర్ కాలేజీలో విద్యనభ్యసించానని పొంగులేటి పేర్కొన్నారు. తాను పుట్టి పెరిగిన ఈ గడ్డపైనే తొలిసారిగా నూతనంగా ఏర్పడిన కల్లూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, నంబూరు రామలింగేశ్వరరావు రమేష్, సీతయ్య, మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు పానుగంటి కృష్ణ నున్నా రవి,గుత్తా వెంకటేశ్వర రావు, రాఘవ రావు, కల్లూరు మండల ఇంచార్జ్ ఆపతి వెంకట రామారావు తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, పసుపులేటి సుబ్బారావు, జాల అప్పారావు బొడ్డు నాగరాజు, వెంకటేశ్వరరావు,గుండపనేని అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# తాటిని కలిసిన ఉప సర్పంచ్

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**

మాజీ ట్రైకార్ చైర్మన్,అశ్వారావుపేట మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లును అబ్బుగూడెం గ్రామ ఉప సర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు దమ్మపేటలోని తాటి వెంకటేశ్వర్లు స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు తెలిపారు.మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలంగా ఉంది అని రానున్న ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేసిన బిఆర్ఎస్ అభ్యర్దులు విజయం సాధిస్తారు అని ఆయనికి వివరించారు.పార్టీ మనుగడ కోసం మండలంలో పర్యటించి కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యాకర్తలకు అండగా ఉండాలని కోరారు.గ్రామ పంచాయితీ ఎన్నికల సమయంలో తాను విజయం సాధిస్తే గ్రామంలో నీటి సమస్య కోసం సొంత ఖర్చులుతో బోరు వేయిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే సొంత నిధులతో గ్రామం కోసం బోరు వేయడంతో ఉప సర్పంచ్ కర్రి వెంకటేశ్వర్లు ను ఆయన అభినందించారు.రానున్న కాలంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది అని గ్రామ అభివృద్ధికి ఎప్పుడూ తోడు ఉంటాను అని త్వరలోనే గ్రామానికి వస్తానని అన్నారు.నూతనంగా ఉప సర్పంచ్ గా విజయం సాధించిన ఆయన్ని అభినందించారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి : సీఐటీయూ

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 7 (జనంసాక్షి)**

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,విద్యుత్ సవర్ణ చట్టం 2025,విబిజి రాంజీ చట్టం,విత్తన సవరణ బిల్లు లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నం కోరారు.శనివారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఆటో అడ్డాలు అంగన్వాడి కేంద్రాలు ఉపాధి కూలీల పని ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పెంట్లం ఉపాధి హామీ పని ప్రాంతం కూలీల వద్ద జరిగిన సమావేశంలో అర్జున్ మాట్లాడుతూ ఉపాధి హామి ఫథకాన్ని కేంద్రం ఎత్తివేయాలని చూస్తున్నదని అది సాధ్యం కాకపోవడంతో దొడ్డిదారిన బలహీనపరిచేందుకు విబిజి రాంజీ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఫలితంగా గ్రామీణ ఉపాధి చట్టానికి మోడీ సర్కార్ ఉరివేస్తోందని అన్నారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న విలువైన చట్టాలను అప్రజాస్వామికంగా రద్దుచేసి పారిశ్రామికవేత్తలకు ఉపయోగపడే లేబర్ కోర్టులు తీసుకువచ్చిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఈ వెంకటేశ్వరరావు, రాంబాబు సులోచన,బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే మధిర మున్సిపాలిటీలో సమస్యలకు పరిస్కారం

## మాజీ శాసనసభ్యులు కొండ బాల కోటేశ్వరరావు



**మధిర, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీకి ఈనెల 11న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ దే ఘనవిజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా మధిర మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మధిర మాజీ శాసనసభ్యులు కొండ బాల కోటేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామినేని సుజాతకి ఆ వార్డు ఇన్చార్జిలకి సుజాత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ ప్రజలు కాంగ్రెస్ జెండాను అనాదిగా ఆదరిస్తున్నారన్నారు.అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిల్కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.ప్రలోభాలకు లొంగకుండా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే కాంగ్రెస్ ని ఆదరించాలని కోరారు.ఈ సమావేశం లో చావా రామకృష్ణ,ఎస్. నాగేశ్వరావు, దెందుకూరు మాజీ సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి సూర్యదేవర కోటేశ్వరరావు,డివిజన్ అధ్యక్షులు సామినేని రామ నాథం, బోడెపుడి గోపీనాథ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట డేవిడ్, గద్దల కృష్ణ,తాళ్లూరు రాధా కుమార్,తాళ్లూరి భాస్కర్, పసుపులేటి మాధవ్,గుర్రం భాస్కర్,జానీ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఉద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ భవనంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో మున్సిపల్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యంగా ఫోరం పని చేస్తుందని, ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఉద్యోగులు విధుల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ఈ ఫోరం ఒక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్లూరి శ్రీకాంత్ మున్సిపల్ ఉద్యోగుల ఫోరం అధ్యక్షులు సుధాకర్ కార్యదర్శి శ్రీనివాసరావు మున్సిపల్ శాఖ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బుర్రి వెంకటేశ్వర్లు మున్సిపల్ ఫోరం జిల్లా కార్యవర్గం వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు రాంచందర్, నాగరాజు, రవీందర్, శ్రీను, ప్రేమ్ రెడ్డి, అనురాధ, సుజిత, కవిత, రజని, వసంత, ప్రత్యుష, అర్చన మరియు ఫోరం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కే బీసీ కులాల మద్దతు



**మధిర, ఫిబ్రవరి 07 (జనంసాక్షి):** మధిరను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ కులాల ఐక్యవేదిక నేతలు ప్రకటించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ కులాల నేతను మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సారధ్యంలో మధిరను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. మధిర అభివృద్ధి కోసం ఫిబ్రవరి 11న జరిగే మధిర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ టిడిపి పార్టీలకు బీసీ కులాల ఐక్యవేదికగా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీసీల ఐక్య సంఘం నేతలు సూరంశెట్టి నాగభూషణం, వాసంశెట్టి కోటేశ్వరావు, వంగాల రామకోటి, తలుపుల వెంకటేశ్వర్లు, ఆలేరు సత్యనారాయణ, మల్లెల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# యూనిటీ కళాశాలలో ఎం బి ఏ పట్టభద్రుల దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు పట్టాలను అందజేసిన కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి




భువనగిరి,ఫిబ్రవరి 7(జనం సాక్షి
భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎంబీఏ పట్టభద్రుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులకు పట్టాలు అందజేసి అనంతరం ప్రసంగించారు.
మేనేజ్మెంట్ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు, నిర్ణయ సామర్థ్యం, నైతిక విలువలతో కూడిన వృత్తి జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు .అదేవిధంగా అకాడమిక్ నాణ్యతతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ ,ప్లేస్మెంట్ శిక్షణ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నామని, విద్యార్థులను పరిశ్రమలకు సిద్ధంగా తీర్చిదిద్దడమే యూనిటీ పీజీ కళాశాల ప్రధాన లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో యూనిటీ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి డైరెక్టర్లు సోమ చందు ,పి గోవర్ధన్ రెడ్డి యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎంఎస్ సరిత యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి శ్రీనివాస్ , ఏవో పి సునీత ,హెచ్వోడి జి సురేష్ ఉపాధ్యాయ బృందం వి రాధ సంపత్ నాగరాణి డి వి యమునా, ఉమా, క్రాంతి ,పీ .లత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 19 వ వార్డు బిజెపి అభ్యర్థి బండారు స్వర్ణలత ని భారీ మెజారిటీ లో గెలిపించాలి



భువనగిరి, ఫిబ్రవరి 8(జనం సాక్షి)
భారతీయ జనతా పార్టీ భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం భాగంగా 19వ వార్డు అభ్యర్థి బండారి స్వర్ణలత జెరిపోతుల గణేష్ ని గెలిపించాలని కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డా"కె. లక్ష్మణ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విజవంతురాలు అయినటువంటి బండారి స్వర్ణలతను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. బిజెపి తో పట్టణాల ప్రగతి సాగుతుందని నరేంద్ర మోడీ చేస్తున్న అనేక అభివృద్ధి పనుల్లో మీరు పాలుపంచుకోవడానికి తప్పనిసరిగా కమలం పువ్వు గుర్తుపై ఓటేయాలని అన్నారు. అన్ని కులాల అభివృద్ధి జరగాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని విశ్వకర్మ యోజన వల్ల అనేకమంది కులవృత్తుల వారు కులవృత్తులను కాపాడుకుంటున్నారు. కుమ్మరి, కమ్మరి, మంగలి, చాకలి అనేక కులాలు ఈరోజు విశ్వకర్మ యువజన వల్ల ఉపాధి పొందుతున్నారు. అదేవిధంగా కుమ్మరి వాడలో ఖాదీ బోర్డు ద్వారా అనేకమంది ఎలక్ట్రిక్ సారే కుండలు తయారు చేసే మిషన్ పొందారు.ఆ విధంగా నరేంద్ర మోడీ పాలనలో ప్రతి ఒక్కరు లబ్ధిదారులుగా మారి అభివృద్ధి చెందే విధంగా భారతీయ జనతా పార్టీ చూస్తుందని ప్రతి ఒక్కరు భారతీయ జనతా పార్టీ ఓటేసి బిజెపి లో భువనగిరి జెండా ఎగరవేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కుమ్మరి వాడ చౌరస్తాలోని మొల్లమాంబ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్, జెర్రిపోతుల భరత్ కుమార్, 19వ వార్డు కన్వీనర్ కొలిచెలిమ మల్లికార్జున్, మొగిలిపాక ప్రేమ్ రాజ్, తాడూరి రాజ్ కుమార్ ,మరికొండ కృష్ణ జహంగీర్, శ్రీకాంత్ ,రాకేష్, సందీప్, గాయత్రి, మేఘన, సుదర్శన్, కిరణ్, కళ్యాణ్, శివ, భాస్కర్, గోపి, సాయి, వార్డు ఓటర్ ,వార్డు, పట్టణ, జిల్లా, రాష్ట్ర, నాయకులు పాల్గొనారు.

## పద్మశాలి కులబంధువుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**హాలియా, ఫిబ్రవరి 7 జనంసాక్షి:** హాలియా పట్టణంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మశాలి కులబంధువుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 11 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు ప్రజలను కోరారు.ఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కుకుడాల ఆంజనేయులు మాట్లాడుతూ, పద్మశాలిల ఐక్యతను చాటిచెప్పే సమయం ఇదేనన్నారు. ప్రతి వార్డులో 80 నుంచి 90 వరకు ఓట్లు ఉండగా, మొత్తం మున్సిపాలిటీలో దాదాపు 900 వరకు పద్మశాలిల ఓట్లు ఉన్నాయని తెలిపారు. ఈ ఓట్లన్నింటినీ గంపగుత్తగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల చెయ్యి గుర్తుపై వేసి, వారిని భారీ మెజారిటీతో గెలిపించి కులబలాన్ని చాటాలని పిలుపునిచ్చారు.సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా పద్మశాలిలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పిస్తూ వస్తోందన్నారు. హాలియా మున్సిపాలిటీలో తొమ్మిదో వార్డులో చేరుపల్లి ముత్యాలకు అవకాశం కల్పించడమే ఇందుకు నిదర్శనమన్నారు. పద్మశాలి ఓటర్లు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే ముఖ్య అతిథిగా హాజరైన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ, హాలియా ఏర్పడిన నాటి నుంచి పట్టణ అభివృద్ధిలో పద్మశాలిల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాజకీయంగా, ప్రజా సంక్షేమ పథకాల అమలులో వారికి పెద్దపీట వేస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న 11 వార్డుల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు. సమావేశానికి కుకుడాల బాలకృష్ణ అధ్యక్షత వహించగా, సంఘం కార్యవర్గ సభ్యులు గడ్డం రమణయ్య, నామని సుధాకర్, కొంగరి రమణయ్య, కొంగరి శ్రీను, రవి, వాసు, గద్దె నాగరాజు, నారాయణ, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

నేరేడుచర్ల (జనంసాక్షి)
మండలంలో సోమారం , బూర్గులతండా, సోమప్ప సోమేశ్వర దేవాలయంలో ఈనెల 15 న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా జాతర ఏర్పాట్లపై తాసిల్దార్ సైదులు అధ్యక్షతన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. శానిటైజర్, మంచినీల్లు,పార్కింగ్ ట్రాఫిక్ కంట్రోల్,విద్యుత్ సరఫరా, వైద్యం తదితర ఏర్పాట్లపై భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ రవీందర్, ఎంపీడీవో శ్యాంసుందర్ రెడ్డి, సోమప్ప దేవాలయం చైర్మన్ చిత్తనూరు సైదులు, ఆలయ ఈవో మృత్యుంజయ శాస్త్రి, సర్పంచులు, నాగు నాయక్, పంచాయతీ కార్యదర్శులు,ఆలయ పూజారి,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## శివాజీ విగ్రహం కోసం విరాళం అందజేత కమిటీ అధ్యక్షుడు శ్యామల కొండల్ రెడ్డి

**వలిగొండ మండలం ఫిబ్రవరి 07 (జనం సాక్షి)**
వలిగొండ మండలం లోని వెల్వర్తి గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహానికి శివాజీ యూత్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు శ్యామల కొండల్ రెడ్డి 1,00,116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ విరాళం విగ్ర ప్రతిష్టాపన పనులకు ఉపయోగపడుతుందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భువనగిరి పురపాలక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్



**భువనగిరి, ఫిబ్రవరి 7(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని 26వ వార్డులో సింగన బోయిన నరసింహ యాదవ్ అడ్వకేట్ ఎన్నికల ప్రచారంలో యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ , భువనగిరి జిల్లా అధ్యక్షులు కొత్తపెల్లి ఆనంద్ యాదవ్, మాదరబోయిన నరేష్ యాదవ్, తెలంగాణ స్టేట్ యూత్ బ్రిగేడ్ మేకల బాలు యాదవ్, మరియు యాదవ సంఘం నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా చలకాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో అడ్వకేట్ వృత్తిలో ఉండి అందరిని కలుపుకుపోతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండే 26వ వార్డు అభ్యర్థి సింగన బోయిన నరసింహ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అదేవిధంగా వివిధ పార్టీలలో, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న యాదవ సోదర సోదరీమణులు నిలుచున్న ప్రతి స్థానం గెలవాలని,గెలుపు కొరకు యాదవ సామాజిక వర్గం పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని కోరడం జరిగింది.

## శ్రీరామ ఫర్టిలైజర్ దుకాణం లైసెన్స్ సస్పెండ్ తుంగతుర్తి ఏ డి ఏ రమేష్ బాబు

**తుంగతుర్తి జనవరి 7 (జనంసాక్షి)**
తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన శ్రీరామ ఫెర్టిలైజర్ షాపు లైసెన్సును సస్పెండ్ చేసినట్లు తుంగతుర్తి వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు తెలిపారు, శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యూరియా అమ్మకాలను యాప్ ద్వారా బుక్ చేసిన తర్వాత అమ్మాలని నియమాల్ని పెట్టిన అట్టి నియమాలను అతిక్రమించి యాప్ లో బుక్ చేయకుండానే యూరియా అమ్మిన కారణంగా అతని లైసెన్స్ సస్పెండ్ చేసినట్లు తెలిపారు, ఏ డీలర్ అయినా కానీ యూరియా యాప్ లో రైతులు బుక్ చేసుకున్న తర్వాతనే తన ఈపాస్ మిషన్ ద్వారా నమోదు చేసి రైతులకు విక్రయించాల్సి ఉంటుందన్నారు చాలామంది ఈ విధానాన్ని అమలు చేయకపోవడం సరికాదన్నారు ప్రతి దుకాణం యజమాని రికార్డులను సక్రమంగా మైంటైన్ చేయాలని స్టాక్ రిజిస్టర్ సరిపోయే విధంగా ఉండాలని తెలిపారు మందులను కూడా నమోదు చేసి ఉంచాలన్నారు లైసెన్స్ డీలర్ల వద్దనే పురుగు మందులను కొనుగోలు చేయాలని తెలిపారు ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా యూరియాను కానీ పురుగుమందులను కానీ విక్రయిస్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుందని హెచ్చరించారు.